అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

కోటగిరి, జనవరి 31 : మండలకేంద్రంలోని మిర్జాపూర్‌క్యాంప్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కేంద్ర బృందం నుంచి రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఉమేశ్, ప్రతాప్.. పోషణ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ రాంబాబు, బోధన్ ప్రాజెక్టు సీడీపీవో జానకి, బోధన్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ నరేశ్‌కుమార్‌తో కలిసి బుధవారం సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషణలోపంతో బరువు తక్కువగా ఉన్న పిల్లలను పరిశీలించారు. పోషణ్ ట్రాకర్ యాప్‌పై అవగాహన కల్పించారు. వీరిని ఎన్‌ఎన్‌ఎంకు పంపించాలని సూచించారు. వారి వెంట ఐసీడీఎస్ కోటగిరి మండల సూపర్‌వైజర్ మణి, నరేశ్, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్యకు డాక్టరేట్

ఖలీల్‌వాడి, జనవరి 31 : ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ప్రతినిధులు నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని స్నేహ సొసైటీ కార్యదర్శికి ఈ నెల 27న డాక్టరేట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. స్నేహ సొసైటీ ద్వారా దివ్యాంగులతోపాటు వివిధ వర్గాల వారికి అందజేస్తున్న సేవలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు బోర్డు అడ్వయిజర్ మాస్టర్ బాబు విజయన్, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మనోకరన్, ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ న్యాయమూర్తి హరిదాస్, అంకాలజీ థెరపిస్ట్ డాక్టర్ శివప్ప, కేపీ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కొప్పు విజయ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నానని, చాలా సంతోషంగా ఉందని అన్నారు.

పీఎంఎఫ్‌ఎంఈ యూనిట్ల ప్రారంభం

యూనిట్‌ను ప్రారంభిస్తున్న డీఆర్డీవో చందర్‌నాయక్

డిచ్‌పల్లి, జనవరి 31 : మండలంలోని రాంపూర్, ధర్మారం గ్రామ సంఘాలకు చెందిన పీఎంఎఫ్‌ఎంఈ లబ్ధిదారుల నూతన వ్యాపారాలను డీఆర్డీవో చందర్‌నాయక్ బుధవారం ప్రారంభించారు. రాంపూర్ గ్రామానికి చెందిన నల్లవెల్లి సౌమ్య పీఎంఎఫ్‌ఎంఈ కింద రూ. 2,50 లక్షలు అందజేయగా.. కట్టె గానుక మిషన్ ఏర్పాటు చేసుకున్నట్లు మండల సమాఖ్య ఏపీఎం రజిత తెలిపారు. ధర్మారం గ్రామానికి చెందిన అనసూయకు లక్ష రూపాయలు అందజేయగా ఫ్లోర్ మిల్ మిషన్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీ సురేశ్, నాగరాజు, స్వప్న, ఎంఎస్‌ఏ అనిల్ పాల్గొన్నారు.

వైకుంఠరథం, బాడీ ఫ్రీజర్ వితరణ

మోర్తాడ్, జనవరి 31: మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన సోమరాజేశ్వర్ (కోరుట్ల ఆర్డీవో) సొంత ఖర్చుతో వైకుంఠరథాన్ని వితరణ చేశారు. డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను గడ్డం రాజేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా దాతలను తిమ్మాపూర్ గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, ఉప సర్పంచ్ నవీన్, వీడీసీ సభ్యులు రాజేందర్, భూపతి, పెద్దారెడ్డి, గంగాధర్, సుదర్శన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

ఖలీల్‌వాడి, జనవరి 31 : రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో పోలీసు, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ కల్మేశ్వర్ మాట్లాడుతూ.. 2023లో జిల్లాలో 767 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, ఇందులో 337 మంది మరణించారని, 203 మంది తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. 2022లో 675 రోడ్డు ప్రమాద ఘటనల్లో 340 మంది మృత్యువాతపడినట్లు తెలిపారు. అత్యధికంగా డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా మీదుగా నాలుగు ప్రధాన జాతీయ రహదారులు వెళ్తుండడంతో తరచూ హైవేలపై రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్‌స్పాట్లుగా పరిగణిస్తూ, యాక్సిడెంట్లకు దారి తీస్తున్న కారణాలను గుర్తించాలన్నారు. ప్రధానమార్గాలు, ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం హెల్మెట్ల ఆవశ్యకతను తెలుపుతూ రవాణాశాఖ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మకరంద్, అదనపు డీసీపీ జయరాం, ట్రైనీ ఐపీఎస్ చైతన్య, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్‌కుమార్, పంచాయతీరాజ్ అధికారులు భావన్న, శంకర్, ట్రాన్స్‌కో ఎస్‌ఈ రవీందర్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, అధికారులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి పేరిట బీజేపీ రాజకీయం చేయడం తగదు

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

శ్రీనగర్‌లో మహిళా సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సారంగాపూర్/ డిచ్‌పల్లి/ సిరికొండ, జనవరి 31 : అయోధ్య రాముడి పేరిట బీజేపీ అగ్రనేతలు రాజకీయం చేయడం తగదని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజల నుంచి ఓట్లు దండుకునేందుకు దేవుడి పేరిట ముసుగులో బీజేపీ తన స్వార్థ, నిరంకుశత్వ ప్రయోజనం కోసం పాకులాడుతున్నదని విమర్శించారు. రూరల్ మండలంలోని శ్రీనగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన డ్వాక్రా మహిళా సంఘ భవనం, శాస్త్రీనగర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనం, మల్కాపూర్(ఏ)లో రూ.5 లక్షలతో నిర్మించిన బస్సుషెల్టర్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. మల్కాపూర్(ఏ)లో రూ.60లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.9 లక్షలతో ధర్మశాల ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. మల్కాపూర్ (ఏ) 339 సర్వే నంబర్‌లో ఉన్న 350 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేస్తామని చెప్పారు. ప్రజలు పలు సమస్యలపై వినతులను ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో మధురిమ, పంచాయతీరాజ్ డీఈ బాబూరావు, ఏఈ నరేశ్, సర్పంచులు సురేందర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, ఖన్నీసాబేగం, ఎంపీటీసీ శాంత సాయన్న పాల్గొన్నారు.

తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. టీయూలో బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బడ్జెట్‌లో టీయూకు నిధులు అందేలా చూడాలని రిజిస్ట్రార్ యాదగిరి ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. టీయూలోని సమస్యలు విన్నవించారు.

సిరికొండ మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో జగదాంబ దేవి ఆలయానికి నిధులు మంజూరు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిశారు.

పల్లె పాలకుల సేవలు అభినందనీయం

సర్పంచులను సన్మానిస్తున్న వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

డిచ్‌పల్లి మండలంలోని సర్పంచులను సన్మానిస్తున్న ఎంపీపీ భూమన్న

వేల్పూర్/బోధన్ రూరల్/నవీపేట/రెంజల్/ఆర్మూర్‌టౌన్/కోటగిరి/ చందూర్/డిచ్‌పల్లి, జనవరి 31: గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం బుధవారంతో ముగియడంతో పలు చోట్ల వీడ్కోలు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, ముఖ్య అతిథులు వారిని ఘనంగా సన్మానించారు. ఐదేండ్లలో వారు అందించిన సేవలను కొనియాడారు.

బాల్కొండ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ సర్పంచులను ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి సన్మానించారు.

బోధన్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను ఎంపీపీ సావిత్రి రాజేశ్వర్, జడ్పీటీసీ లక్ష్మీ గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

నవీపేట మండలంలోని కమలాపూర్ సర్పంచ్ సూరవ్వ బాబు, ఉప సర్పంచ్ రమేశ్‌రెడ్డి, వార్డు సభ్యులను ఎంపీటీసీ బేగరి జనార్దన్, బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్, రాజు సన్మానించారు.

రెంజల్ మండలం బోర్గాం, వీరన్నగుట్ట సర్పంచులు వాణీ సాయిరెడ్డి, రాజుతోపాటు ఉపసర్పంచులు, వార్డుసభ్యులను గ్రామకార్యదర్శులు, జడ్పీటీసీ విజయా సంతోష్ సన్మానించారు.

ఆలూర్ సర్పంచ్ కల్లెం మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌ను వీడీసీ సభ్యులు, తహసీల్దార్ నరేశ్, ఎంపీటీసీలు భోజకళ, లక్ష్మి సన్మానించారు.

కోటగిరి ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను ఎంపీపీ వల్లెపల్లి సునీతా శ్రీనివాసరావు, మండల అధికారులు సన్మానించారు.

చందూర్‌లో సర్పంచ్ సాయారెడ్డి, ఉపసర్పంచ్ ఎల్లమ్మల శేఖర్‌ను ఎంపీడీవో నీలావతి, తహసీల్దార్ శాంత, ఉప తహసీల్దార్ ఆసియా ఫాతిమా, ఎంపీవో తారాచంద్, కార్యదర్శి సాయిలు సన్మానించారు.

మోస్రా మండలంలోని గోవూర్‌లో గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని అధికారులు, వివిధ కుల సంఘాల వారు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ కత్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని 34 మంది సర్పంచులను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గద్దె భూమన్న, ఎంపీడీవో టీవీఎస్ గోపీబాబు, ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఏఈ శ్రీధర్ తదితరులు సన్మానించారు.

ఓటీఎస్ గడువు పొడిగింపు

బాన్సువాడ, జనవరి 31 : నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) పొడిగించినట్లు డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల అభ్యర్థన మేరకు ప్రవేశపెట్టిన ఓటీఎస్ జనవరి 31న ముగిసినప్పటికీ.. చాలా మంది రుణాలు చెల్లించాల్సి ఉన్నందున గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని డీసీసీబీ చైర్మన్ కోరారు. మరిన్ని వివరాల కోసం సంబంధిత సొసైటీ మేనేజర్లను సంప్రదించాలని సూచించారు.

కొనసాగుతున్న పీజీ పరీక్షలు

డిచ్‌పల్లి, జనవరి 31 : తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో పీజీ 3, 5, 7, 9వ సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, న్యాయకళాశాల, దక్షిణ ప్రాంగణం, గిరిరాజ్ డిగ్రీ కళాశాల, ఆర్మూర్, కామారెడ్డి, బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రాల్లో పరీక్షలు కొనసాగుతున్నాయి. ఐదో రోజు బుధవారం ఉదయం నిర్వహించిన పరీక్షకు 900 అభ్యర్థులకు 850 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షకు 158 మందికి 157 హాజరైనట్లు టీయూ అధ్యాపకులు తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ పరిశీలించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖలీల్‌వాడి, జనవరి 31 : నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈడీవో రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుబ్బ సబ్‌స్టేషన్ పరిధిలోని మహేశ్వరీ భవన్, గౌడ్స్ కాలనీ, గుమస్తా కాలనీ, దుబ్బ బైపాస్ రోడ్డు, దుబ్బ సబ్‌స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

పంచాయతీపాలనపై అధికారులకు అవగాహన

ధర్పల్లి, జనవరి 31 : గ్రామపంచాయతీల సర్పంచుల పదవీ కాలం ముగిసినందున గ్రామాలకు ప్రత్యేక అధికారులను కేటాయించారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీల ప్రత్యేకాధికారులుగా బాధ్యతల్లో చేరనున్న మండల స్థాయి అధికారులందరికీ పంచాయతీ చట్టంపై ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో రాజేశ్ బుధవారం అవగాహన కల్పించారు. ఇంటి పన్నుల వసూలు, పారిశుద్ధ్యం, తాగునీటి నిర్వహణ తదితర పనులను ఏవిధంగా నిర్వహించాలో అవగాహన కల్పించారు. సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల విడుదలపై ఉన్నతాధికారుల సూచనల మేరకు సంతకాలు చేసి నిధులు అందజేయాలన్నారు. ఏమైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

పుస్తెలతాడు చోరీ చేసిన నిందితుడి అరెస్టు

వినాయక్‌నగర్, జనవరి 31 : నిజామాబాద్ వద్ద ఆగిన రైలులో మహిళ మెడలో నుంచి పుస్తెలతాడును చోరీ చేసిన నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన విజయలక్ష్మి జనవరి 20న నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో షిర్డీకి వెళ్తున్నది. అర్ధరాత్రి సమయంలో ట్రైన్ నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగింది. మహిళ తన సీట్‌లో నిద్రిస్తున్నట్లు గమనించిన షేక్ ఇబ్రహీం.. ట్రైన్ కదిలే సమయంలో ఆమె మెడలోంచి 4 తులాల బంగారు పుస్తెలతాడును తెంచుకొని పరారయ్యాడు. సీసీ ఫుటేజ్, ఇతర ఆధారాలతో నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అతడి నుంచి పుస్తెలతాడును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకోవడానికి కృషిచేసిన సిబ్బంది హన్మాండ్లు, కుబేరుడు, రాములు, సలావుద్దీన్‌ను రైల్వే ఎస్సై సాయిరెడ్డి అభినందించారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రీడా పోటీలు

వాలీబాల్‌లో గెలుపొందిన మగ్గిడి జడ్పీహెచ్‌ఎస్ బాలికల జట్టు

ముప్కాల్, జనవరి 31: ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాదాత ఏనుగు దయానందరెడ్డి జన్మదినం సందర్భంగా జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ (అండర్-17) పోటీలు నిర్వహించారు. బాలికల వాలీబాల్‌లో మగ్గిడి జడ్పీహెచ్‌ఎస్ జట్టు ప్రథమ స్థానం, కలిగోట్ జడ్పీహెచ్‌ఎస్ ద్వితీయ స్థానం సాధించాయి. బాలుర విభాగంలో పోచంపాడ్ జడ్పీహెచ్‌ఎస్ ప్రథమ, నిజామాబాద్ కాకతీయ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలుర కబడ్డీ పోటీల్లో ఇందల్వాయి జట్టు ప్రథమ, బాల్కొండ కృష్ణవేణి పాఠశాల జట్టు ద్వితీయ స్థానం సాధించాయని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు భూమేశ్వర్, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, నర్సారెడ్డి, గంగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సాయన్న, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, పుష్పనాథ్‌రెడ్డి, గోపీనాథ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్, పీడీ రాజ్‌కుమార్, మల్లేశ్‌గౌడ్, పీఈటీలు మధు, భూపతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మాక్లూర్, జనవరి 31: రంగారెడ్డి జిల్లా ఉద్మీర్‌లో నిర్వహించిన 3వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని దాస్‌నగర్ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారు. టెన్నికాయిట్‌లో త్రిష, ప్రియతమ, హైజంప్‌తోపాటు వంద మీటర్ల రిలే రన్నింగ్‌లో రంజిత గోల్డ్‌మెడల్స్‌ను సాధించారు. 3000, 800 మీటర్ల రన్నింగ్‌లో రోజా, టేబుల్ టెన్నిస్‌లో సాయిప్రసన్న సిల్వర్ మెడల్స్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్ వర్షిణిని ప్రిన్సిపాల్ లావణ్య, లెక్చరర్లు అభినందించారు.

ఆర్చరీ ఫెడరేషన్ ఉపాధ్యక్షునికి సన్మానం

కంఠేశ్వర్, జనవరి 31: జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో ఒలింపిక్ సంఘ కార్యవర్గ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో ఆర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ సంజీవ్‌రెడ్డి.. ఆర్చరీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఒలింపిక్ సంఘ కోశాధికారి భూమారెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులు విజయ్‌కాంత్, రాజాగౌడ్, అబ్దుల్ ఒమర్, కార్యవర్గసభ్యులు యాసిన్, మనోజ్‌కుమార్, సురేశ్, జావిద్, సెపక్‌తక్రా జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాదారి సంజీవ్‌రెడ్డి, డేవిడ్, అబ్బయ్య పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

ఆర్మూర్‌టౌన్, జనవరి 31: పీపుల్స్ వారియర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో వన్నెల్-బీ గ్రామానికి చెందిన పబ్బ సంతోష్ విజేతగా నిలిచాడు. ఆయనకు ఆర్మూర్ న్యాయస్థానం సెకండ్ క్లాస్ జడ్జి వెంకటేశ్వర్లు చేతులమీదుగా బుధవారం రూ. 5వేల నగదు బహుమతిని ప్రదానం చేశారు. సంస్థ సభ్యుడు నిఖిల్, సిద్ధు, మహేశ్ పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతలకు..

నందిపేట్, జనవరి 31: కిరణ్‌కుమార్ 33వ వర్ధంతి సందర్భంగా ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గంగాధర్, దేవన్న, అమర్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

వినాయకనగర్, జనవరి 31 : నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ కె.మహేశ్ బాబు (పీసీ-544) తనతో అసభ్యకరంగా వ్యవహరించాడని ఓ బాలిక గత నెల 25న ఫిర్యాదు చేయగా సదరు కానిస్టేబుల్‌పై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పరారీలో ఉన్న మహేశ్‌బాబును పోలీసులు గత నెల 27న అరెస్టు చేసి, పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ముందు హాజరు పర్చారు. నిందితుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. రిమాండ్‌లో ఉన్న కానిస్టేబుల్‌పై విచారణ జరిపించిన సీపీ కల్మేశ్వర్.. అతడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నాలుగు నెలల్లో రెండుసార్లు..

కానిస్టేబుల్ కె.మహేశ్‌బాబు గతేడాది సెప్టెంబర్‌లో భార్యాభర్తలకు సంబంధించిన కేసులో బాధిత మహిళతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అదేనెల 23న మహేశ్‌బాబును సీపీ సస్పెండ్ చేశారు. తిరిగి విధుల్లో చేరిన కానిస్టేబుల్ తన తీరు మార్చుకోలేదు. మళ్లీ ఆయనపై ఫిర్యాదు అందడంతో సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారని ఏసీపీ కిరణ్‌కుమార్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE
PRL.JUNIOR CIVIL JUDGE AT BODHAN
OS.NO. 163 OF 2023
Beteween:
Sri. K. Laxman ...Plaintiff
AND
The Tahsildar Pothangal and another
To. ...defendants
Whom so ever it may concerned
Take notice that the above plaintiff filed the suit for declaration and mutation of suit schedule property and issuance of passbook against the defendants no.1 and 2 and to whom so ever it may concerned.
That the persons who are interested in the subject matter are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions relating to the suit on **22-02-2024 at 10-30 O'Clock** to answer the claim.
Take notice that in default of any person appearing on that day above mentioned, the suit will be heard and determined in absence of any one.
//BY ORDER OF THE COURT//
Sd/- J.NANDA KUMAR ,B.Sc LLB,
Advocate- Bodhan,Cell: 94404 73585

మత్స్యకార్మికులకు శిక్షణ

ముప్కాల్, జనవరి 31: మండల కేంద్రంలోని రైతువేదికలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్, ఇండియన్ ఇమ్యూనాలజీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మత్స్యకార్మికులకు బుధవారం ప్రాణరక్షణ, నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. చేపలవేటకు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయిన వారిని ప్రాణాపాయం నుంచి రక్షించే విధానంపై వివరించారు. గ్రూప్ ఇన్సూరెన్స్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం గోదావరి వద్ద అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి రాజనర్సయ్య, ఎన్‌ఎఫ్‌డీసీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ భార్గవి, ఐటీయూఎస్ ఇండియన్ రెస్క్యూ అకాడమీ అధికారి మహేశ్, సోన్‌పేట్ నారాయణ, జిల్లా మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★సూర్య ఎంటర్‌ప్రైజెస్: టూత్‌బ్రష్, పెన్స్, కాటన్ విక్స్, మిషన్స్‌పై ప్రతినెలా అధిక ఆదాయం, 50% తిరిగి కొనుగోలు, టూత్‌బ్రష్, స్క్రబ్బర్, పెన్స్ కొరకు జిల్లాల వారీగా డీలర్స్ కావలెను. 7794907692.
NT-311506

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ నెలలోనే మరో రెండు గ్యారెంటీలు

బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

వీరన్నగుట్ట పాఠశాలలో హెచ్‌ఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

రెంజల్, జనవరి 31 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫిబ్రవరిలో మరో రెండు గ్యారెంటీలు అమలు చేయనున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చెప్పారు. ఆలస్యమైనప్పటికీ మిగితా హామీలు కూడా అమల్లోకి తెచ్చి ప్రజల రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు. మండలంలోని వీరన్నగుట్ట, రెంజల్, సాటాపూర్, బోర్గాం, తాడ్‌బిలోలి, దండిగుట్ట, దూపల్లిలో బుధవారం పర్యటించారు. పాఠశాలలను పరిశీలించి బడుల్లో అన్ని మౌలిక వసతులను సమకూర్చుతామన్నారు. తరగతి గదులు, ఉపాధ్యాయుల కొరత ఉందని స్టోరీలు చెప్పకుండా ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలు మెరుగుపర్చి, ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. యువతకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని, సాటాపూర్‌లో ఫ్యాక్టరీల ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతున్నదని తెలిపారు. బెల్టుషాపులను అరికట్టాలని పోలీసులను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మోబీన్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ నాగభూషణంరెడ్డి, ధనుంజయ, సాయిరెడ్డి, రాములు, సురేందర్‌గౌడ్, జావిద్, ఎంఎల్‌రాజు, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ రాంచందర్, ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచులు, మండల నాయకులు పాల్గొన్నారు.

రెంజల్ మండలంలో ప్రత్యేక అధికారుల నియామకం

రెంజల్, జనవరి 31: పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం జనవరి 31తో ముగియడంతో మండలంలోని 17 గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటాయించిన ప్రత్యేక అధికారులు ఈ నెల 2 నుంచి బాధ్యతలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

మురికి కాలువలో పడి ఒకరి మృతి

ముప్కాల్, జనవరి 31: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే దారిలో ఉన్న ఓ మురికి కాలువలో పడి సూర్యాపేట జిల్లాకు చెందిన పింగిలి శ్రీనివాస్(45) మృతిచెందినట్లు ఏఎస్సై తెలిపారు. ఆయన కొన్ని సంవత్సరాలుగా ముప్కాల్‌లో మేస్త్రీ వద్ద కూలిపని చేసేవాడని, కల్లు, మద్యం సేవించేవాడని వివరించారు. మద్యం మత్తులో మురికి కాలువలో పడి మృతిచెంది ఉండవచ్చని తెలిపారు.

28 ఎజెండా అంశాలకు బోధన్ మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

బోధన్, జనవరి 31: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. చైర్మన్ తూము పద్మావతీశరత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎజెండాలో పొందుపర్చిన మొత్తం 28 అంశాలను ఆమోదించించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40 లక్షలను వివిధ పనులకు కేటాయించారు. ఎజెండా అంశాలపై కమిషనర్ ఖమర్ అహ్మద్ వివరణ ఇచ్చారు.

కౌన్సిల్ సమావేశంలో ఎజెండాపై వివరణ ఇస్తున్న మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్

సిద్దుల గుట్టపై ఆర్మూర్ సీఐ పూజలు

ఆర్మూర్‌టౌన్, జనవరి 31: ఆర్మూర్ సీఐ బాధ్యతలు చేపట్టిన రవి కుమార్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టను బుధవారం దర్శించుకున్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయనకు ఆలయ అభివృద్ధి కమిటీ సన్మానించింది. కార్యక్రమంలో సుమన్, గంగారెడ్డి, గంగాకిషన్, లక్ష్మణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన జనరల్ నర్సులు

శక్కర్‌నగర్, జనవరి 31: సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రెగ్యులర్ పోస్టింగ్ ఉత్తర్వులను తీసుకునేందుకు బోధన్ నుంచి జనరల్ నర్సులు బుధవారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. హెల్త్ సూపర్‌వైజర్ నిర్మల ఆధ్వర్యంలో మొత్తం 34 మందికి తహసీల్దార్ గంగాధర్ ఏర్పాట్లు చేశారు.

నేటి నుంచి దత్తాత్రేయ బ్రహ్మోత్సవాలు

నందిపేట్, జనవరి 31: మండలంలోని దత్త మల్లారం గ్రామంలో ఉన్న దత్తాత్రేయ ఆలయంలో గురువారం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. మండలంతోపాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

సంక్షిప్తంగా..

● **భూముల సర్వే**

బాల్కొండ, జనవరి 31 : మండలకేంద్రంలో 1333 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమి కబ్జాపై వార్తా కథనాలు రావడంతో స్పందించిన తహసీల్దార్ శ్రీధర్‌రెడ్డి.. హద్దులను గుర్తించాలని ల్యాండ్ సర్వే ఏడీని కోరారు. ఈ మేరకు సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు బుధవారం రెవెన్యూ అధికారులతో కలిసి భూమిని పరిశీలించారు. త్వరలోనే సర్వే చేస్తామన్నారు.

● **చెరువు స్థలం..**

భీమ్‌గల్, జనవరి 31: మండలంలోని రాతం చెరువు, ధర్మారాయుడి కుంట, బాబాపూర్ చెరువులను ఆర్డీవో వినోద్‌కుమార్, తహసీల్దార్ వెంకటరమణ పరిశీలించారు. చెరువు భూములను ఏడీతో సర్వే చేయించారు.

● **ఇసుక ట్రాక్టర్ పట్టివేత..**

భీమ్‌గల్, జనవరి 31 : మండలంలోని బాబాపూర్ శివారు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై హరిబాబు పట్టుకొని సీజ్ చేశారు.

● **జూనియర్ కళాశాల ఫేర్‌వెల్..**

బాల్కొండ, జనవరి 31 : మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ పార్టీని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డ్యాన్సులతో సందడి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

● **వరి పంటల పరిశీలన..**

ఏర్గట్ల, జనవరి 31 : మండల కేంద్రంతోపాటు బట్టాపూర్, గుమ్మిర్యాల్ గ్రామాల్లో సాగుచేస్తున్న వరి పంటలను ఏవో మహ్మద్ అబ్దుల్ మాలిక్ బుధవారం పరిశీలించారు. పంటలో కాండం తొలుచు పురుగును గుర్తించి నివారణ మార్గాలను రైతులకు సూచించారు. ఏఈవో సాయిసచిన్ ఉన్నారు.

● **పశువైద్య శిబిరం..**

నందిపేట్, జనవరి 31 : మండలంలోని బజార్‌కొత్తూర్‌లో బుధవారం పశు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 42 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 17 జీవాలకు సాధారణ చికిత్స, 49 దూడలకు నట్టల నివారణ మందు వేశామని వైద్యుడు హన్మంత్‌రెడ్డి, సర్పంచ్ స్కంద బాబూరాజ్, ఎంపీటీసీ రాజు తెలిపారు.

● **టాయిలెట్ల నిర్మాణ పనులు ప్రారంభం ..**

బాల్కొండ, జనవరి 31 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో మహిళా భవనం వద్ద టాయిలెట్ల నిర్మాణ పనులను సర్పంచ్ కల్పనా అనిల్, ఎంపీటీసీ లతా గంగారాం బుధవారం ప్రారంభించారు. ఉపసర్పంచ్ లింబారెడ్డి, వార్డు సభ్యులు, ఐకేపీ సీఏ సుప్రియ, మహిళా సంఘం అధ్యక్షులు ఆస్మ, విజయ, గంగు పాల్గొన్నారు.